సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 144 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 14 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## సీపీఆర్‌తో గుండెకు రక్షణ

- కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

# డీసీసీ


## జనగామ డీసీసీ పీఠానికి పోటాపోటీగా దరఖాస్తులు

- జిల్లా వ్యాప్తంగా 50 మందికి పైగా ఆశావహులు
- అందులో ఆరుగురినే గుర్తిస్తామన్న అబ్జర్వర్లు
- ప్రశాంతంగా ముగిసిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం
- ఆ ఆరుగురు ఎవరు..? పార్టీలో విస్తృత చర్చ

జనగామ డీసీసీ పీఠానికి ఆశావహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నిన్న మొన్నటి వరకు ఐదారుగురు ముఖ్య నేతల మధ్య పోటీ ఉండగా.. తాజాగా ఆ సంఖ్య కాస్తా 50 మందికి పైగా దాటింది. జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న సీనియర్, జూనియర్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దరఖాస్తులు అందజేశారు. టీపీసీసీ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్లు దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ పరిశీలకుడు ఎం.డి అవేజ్, అరుణ్ హాజరయ్యారు. చివరి రోజైన సోమవారం వారు ఆశావహులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2





## అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

4 లో

## పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుల ఎన్నిక

- ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్

4 లో






## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి


- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

# డీసీసీ

## జనగామ డీసీసీ పీఠానికి పోటాపోటీ దరఖాస్తులు

- జిల్లా వ్యాప్తంగా 50 మందికి పైగా ఆశావహులు
- ఆరుగురినే గుర్తిస్తామన్న అబ్జర్వర్లు
- ప్రశాంతంగా ముగిసిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం
- ఆ ఆరుగురు ఎవరు..? పార్టీలో విస్తృత చర్చ



(మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి)

జనగామ డీసీసీ పీఠానికి ఆశావహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నిన్న మొన్నటి వరకు ఐదారుగురు ముఖ్య నేతల మధ్య పోటీ ఉండగా.. తాజాగా ఆ సంఖ్య కాస్తా 50 మందికి పైగా దాటింది. జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న సీనియర్, జూనియర్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దరఖాస్తులు అందజేశారు. టీపీసీసీ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్లు దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ పరిశీలకులు ఎం.డి అవేజ్, అరుణ్ హాజరయ్యారు. చివరి రోజైన సోమవారం వారు ఆశావహులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

### సమస్యలు పరిష్కరించుకుంటాం..

### ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్

సమావేశం అనంతరం ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. కాంగ్రెస్ హైకమాండ్ ఈ నెఖారులోగా డీసీసీలకు కొత్త అధ్యక్షులను నియమించాలని కృతనిశ్చయంతో ఉందున్నారు. జనగామ జిల్లాలో కూడా ఈ మేరకు కసరత్తు ప్రారంభించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా డీసీసీ పీఠానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వారితో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లా, మండల, గ్రామీణ స్థాయి సీనియర్ నాయకుల అభిప్రాయాలు అన్నీ స్వీకరించి వచ్చిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి ఇందులో ఆరుగురి పేర్లను హైమకాండ్‌కు సూచిస్తామని తెలిపారు. ఆ తర్వాత హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం అన్నారు. ఇక జనగామ కాంగ్రెస్‌లో ఉన్న వర్గపోరుపై ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధనమిస్తూ.. 'కాంగ్రెస్ అంటే ఓ పెద్ద కుటుంబం అని.. కుటుంబంలో చిన్నచిన్న తగదాలు ఉంటే కుంటుంబ సభ్యులు అంతా సామరస్యంగా పరిష్కరించుకుంటారు..' అని సమాధానం ఇచ్చారు.

### ఆ ఆరుగురు ఎవరు?

జనగామ డీసీసీ పీఠానికి ఆశావహులు రోజు రోజుకూ పెరుతున్నారు. గత కొన్ని రోజులు కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలతో జిల్లాలో ఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లాలోని జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ మూడు నియోజకవర్గాల నుంచి



దాదాపు 50 మందికి పైగా ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో జనగామ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. తర్వాత రెండో స్థానంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఉండగా.. ఇక పాలకుర్తి నుంచి మాత్రం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు సమాచారం. అయితే ఆశావహుల నుంచి అభిప్రాయాలు సేకరించిన అబ్జర్వర్లు పలు ఆసక్తి కరమైన ప్రశ్నలు వేసినట్టు తెలు స్తోంది. వచ్చిన దరఖాస్తుల్లో అబ్జర్వర్లు ఆరుగురి పేర్లు మాత్రమే గుర్తిస్తామని స్పష్టం చేయడంతో పలువురి పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇందులో ప్రస్తుత ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఉన్నా.. ఆయనకు ఒక సారి అవకాశం ఇచ్చిన హైమకాండ్ రెండో సారి ఇస్తుందోలేదో అనే సందేహం పార్టీ వర్గాల్లో ఉంది. అయితే తనకు అవకాశం లేకుంటే తన వారసుడిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పేరు తెరపైకి తెచ్చినట్టు తెలుస్తోంది. ఇక గతంలో జనగామ డీసీసీ ప్రెసిడెంట్‌గా పనిచేసిన ప్రస్తుతం ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సైతం దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. ఇక బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకుల పేర్లలో కంచె రాములు, ఎర్రమళ్ల సుధాకర్, నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ ప్రముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహిళా నేతలుగా పాలకుర్తి కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగారపు ఇందిర పేర్లు వినిస్తున్నాయి. ఇందులో ఇందిర డీసీసీ పీఠానికి దరఖాస్తు చేసుకులేదని తెలిసింది. ఇక పాలకుర్తి నియోజకవర్గం నుంచి వచ్చిన ఏకైక దరఖాస్తు ఝాన్సీరెడ్డి మాత్రమేనని సమాచారం. అయితే పార్టీ గైడ్ లైన్స్ ప్రకారం పార్టీలో 5 ఏళ్లు పనిచేసిన వారే డీసీసీ పదవికి అర్హులని అబ్జర్వర్లు ప్రకటించడంతో మరి ఝాన్సీరెడ్డి దరఖాస్తు చెల్లుతుందా లేదా అని తేలాల్సిఉంది.

### అంతా చిల్లరమల్లర..!

**కాంగ్రెస్.. అంటే ఓ మహా సముద్రం.. దశాబ్దాల చరిత్ర గత ఈ పార్టీలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎంతో మంది లీడర్లు ఉన్నారు. ఈ మహా సముద్రంలో ఎవరికి వారే యమునా తీరే అనేది జగమెరిగిన సత్యమే.. కానీ అది కాస్తా మరింత అధ్వన్నంగా తయారైందని ప్రస్తుత పరిస్థితులును చూస్తే అర్థం అవుతోంది. ఓ డీసీసీ అధ్యక్షుడి నియామకం కోసం పార్టీ హైకమాండ్ ఇంత ఆపసోపాలు పడడం సాధారణ కార్యకర్తలను విస్తుపోయేలా చేస్తోంది. పార్టీలో ఉన్న వర్గ పోరా.. మరే కారణమో తెలియదుగానీ డీసీసీ అధ్యక్షుడి ఎన్నికకు హైమకాండ్ తీసుకున్న నిర్ణయంతో పార్టీ సీనియర్, జూనియర్, చిన్నాచితకా గల్లీ లీడర్లు సైతం డీసీసీ పీఠానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే అంత వారు దరఖాస్తు చేసుకున్నా.. వారిని గుర్తిస్తార అనేది ప్రశ్నర్థకమే..! మళ్లీ రాజకీయం అంతా అదే బడా లీడర్ల మధ్య ఉంటుందనేది జగమెరిగిన సత్యమే..!**



## జోనల్ స్థాయిలో సత్తా చాటిన 'నారాయణ' విద్యార్థులు

**జనగామ, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లాలో జోనల్ స్థాయిలో ఐశ్వర్య కన్వెన్షన్ హాల్ హన్మకొండలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఒరెంటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పాఠశాల జోనల్ స్థాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాజీపేట, హన్మకొండ ఎంఈవోలు బి.మనోజ్ కుమార్, నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జోనల్ డి.జి.ఎం. రిజ్వానాఇమ్రాన్ పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ మంచి వక్త అంటే సాధారణంగా మాట్లాడే శైలి వ్యక్తిత్వ వికాసంలో ముఖ్యమైన భాగంగా పరిగణించ బడుతుందని, కొంతమంది వ్యక్తుల కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అద్భుతంగా ఉండడం మీరు వినడమే కాకుండా చూసి ఉంటారని, కొంతమంది అయితే చాలా సిగ్గుపడతారని అన్నారు. తరచుగా ప్రజల ముందు ఏదైనా మాట్లాడటానికి సంకోచిస్తారని, అటువంటి పరిస్థితిలో కొన్ని ప్రత్యేక చిట్కాలను అనుసరించడం ద్వారా మీరు కొద్ది రోజుల్లోనే మంచి వక్తగా మారవచ్చన్నారు. కొన్ని సులభమైన మార్గాల్లో మీ మాట్లాడే శైలిని మెరుగుపరచడం, తెలివిగా పదాలను ఎంచుకోవడం, చదవడం అలవాటు చేసుకోవడం, స్వరంపై శ్రద్ధ వహించడం ముఖ్యంగా ఎదుటి వారి మాట వినకుండా అతిగా మాట్లాడక పోవడం మంచిదని అన్నారు. ఇలా చేయడం వల్ల మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్లు సాయికృష్ణ, శ్యామల, శిరీష, ప్రిన్సిపాళ్లు ఫర్హాన, స్కిల్ విభాగానికి చెందిన టి.ఎల్. లఖుపతి, వీణాకుమారి, అకడమిక్ డీన్ విక్రమ్, ఏవో ఎండీ అన్వర్, వి.పిలు రేణుక, శ్రీలేక, పీఈటీ మహేష్, అఖిల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, మూడు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయంలో జేఏసీ సమావేశం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ మల్లికార్జునస్వామి ఆలయంలో రాష్ట్ర ఉద్యోగల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ సూచన మేరకు తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు అయినా యాదగిరిగుట్ట, వేములవాడ, భద్రాచలం, కొండగట్టు మరియు కొమరవెల్లి, బాసర ఆలయాల్లో పనిచేసే ఉద్యోగుల నూతన జేఏసీ ఏర్పాటు కొరకు కొమురవెల్లిలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ ఉద్యోగ సంఘం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన దేవాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ రాష్ట్ర టీఎన్జీవో కార్యదర్శి ఉపాధ్యాయుల చంద్రశేఖర్లతో పాటుగా దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పడిగన్న గారి ఆంజనేయులు ,ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ,పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్లు మధుకర్ ,లక్ష్మీరాజం నరసింహులు ప్లంబర్ విజయకుమార్ మధుసూదన్ శర్మ అర్చకులు భాస్కర్ ,చిన్న మల్లికార్జున్ ,రవి ,వినయ్ కుమార్ మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణికి వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్హా లోమ్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.

లింగాలఘన్‌పూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు నడిగోటి సోమయ్య తన దరఖాస్తు అందిస్తూ.. సర్వే నెంబర్ 263 పట్టా భూమిలో 25 ఎకరాల భూమి ఉందని, 1938లో వర్షపు నీరు చెరువుకు వెళ్లేందుకు నీటిపారుదల శాఖ పంట కాల్వ నిర్మించిందని, ప్రస్తుతం శివరాత్రి ఐలయ్య అనే వ్యక్తి దౌర్జన్యంగా కన్నీలు పాతి వర్షపు నీరు చెరువుకు వెళ్లకుండా అడ్డుకొని పంట కాల్వను పూడ్చి వేయడంతో తన భూమిలో నీరు నిలుస్తున్నదని అధికారులు తగు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి అందించారు.

జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన ముక్క రాజయ్య తన తండ్రి పేరుతో ఉన్న భూమి సర్వే నెంబర్ 10/79 లోని 1.20 ఎకరం మల్ల భూమిని వారసత్వంగా పట్టా మార్పిడి చేసి ఇవ్వాలని కోరారు.

బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి కి చెందిన తాలిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 202లో పూర్వీకుల నుంచి సంక్రమించిన 1.10 ఎకరంలో భూమి కి రైతుబంధు అందుతుందని తన భూమి లేదని దయాదులు చెబుతున్నారని, ఆ భూమికి హద్దులు చూపించి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

జనగామ పట్టణం అంబేద్కర్ నగర్‌కు చెందిన గుండెల్లి జాహ్నవి తన భర్త ఫీఎస్ డబ్బుల కోసం దరఖాస్తు చేసుకుంది. తన హరికృష్ణ మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్‌లో ఔట్ సోర్సింగ్ ఎంప్లాయ్‌గా విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు మరణించాడని.. ఆయన రావాల్సిన పీఎఫ్ డబ్బులు సనా సెక్యూరిటీ అండ్ ప్లేస్‌మెంట్ ఏజెన్సీ వారు కట్ చేసుకుని పీఎఫ్ ఖాతాలో జమా చేయలేదని, రెండేళ్లుగా ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని పేర్కొంటూ తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంది.

దేవరుప్పల మండలం నిర్మల గ్రామానికి చెందిన దూదేకుల జమాల్ సర్వేనెంబర్ 260లో 20 గుంటలు 290 లో 20 గుంటలు పాత పుస్తకంలో నమోదుగా ఉన్నదని కొత్త పుస్తకంలో ఎక్కించి ఇవ్వాలని దరఖాస్తు అందించారు.

జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్డులో ఉన్న కుమ్మరి కుంట కట్టను కొందరు తొలగించారని ముత్తడి మనోహర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కట్ట తెంపడంలో కుంటలో నీరంతా పక్కనే ఉన్న పొలాల్లో వచ్చి పంట నష్టం జరుగుతోందన్నారు. అదే విధంగా ఈ కుంటలో మున్సిపాలిటీ వారు చెత్త తెచ్చిపోస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పంది చర్యలు తీసుకోవాలని కోరారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన సముద్రాల శంకర్ తనకు ఘన్‌పూర్ శివారులో 494/సి, 500/1 లో 3.20 ఎకరముల భూమి ఉందని, కాస్తులో ఉన్నానని పుస్తకంలో నమలిగొండలో అని తప్పుగా నమోదయినందున స్టేషన్‌ఘన్‌పూర్ శివారు అని నమోదు చేసి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును సమగ్రంగా సమీక్షించి సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందని, సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్ వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, గృహనిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబంతో అంగన్‌వాడీకి అనుబంధం

### ఐసీడీఎస్ సీడీపీఓ స్వరూప

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామ అంగన్వాడీ ఒకటవ కేంద్రంలో పోషణ అభియాన్ – పోషణ మాసం కార్యక్రమాలను సిడిపిఓ స్వరూప శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ, మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు సరైన ఆహారం తీసుకోవడం ద్వారా శిశువులు ఆరోగ్యవంతంగా పుడతారని, ప్రసవానంతరం తల్లులు కూడా పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం, బరువు, వయస్సు పెరుగుదల వంటి అంశాలపై క్రమం తప్పకుండా దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్యా పునాది వేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పోషణ మాసం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుశీల మాట్లాడుతూ, ప్రతి కుటుంబం పోషకాహారం ప్రాధాన్యతను గుర్తించి, ఇంట్లోనే లభ్యమయ్యే పప్పులు, కూరగాయలు, పండ్లు వంటివి ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధిక, రజిత, లలిత, అన్నపూర్ణ, సరోజన, శోభా, రమాదేవి తదితరులు పాల్గొని ఏర్పాట్లు చేశారు. మహిళలు, తల్లులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది.





## సీపీఆర్‌తో గుండెకు రక్షణ

**జనగామ, మన చౌరాస్తా :** గుండెపోటు వచ్చిన వ్యక్తులను రక్షించేందుకు సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హాల్ లో జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సి.పి.ఆర్. కార్యక్రమం పై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 13 నుండి 17వ తేదీ వరకు జాతీయ స్థాయిలో చేపట్టిన సి.పి.ఆర్. శిక్షణ కార్యక్రమంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఆకస్మికంగా గుండె పోటుకు గురైన వారిని సి.పి.ఆర్. తో ఏ విధంగా రక్షించుకోవచ్చునో సంబంధిత శిక్షకులు జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సి.పి.ఆర్.పై అధికారులు, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, డీఆర్డిఓ వసంత, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు, సీపీఆర్ శిక్షకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వడ్లను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**బచ్చనపేట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట, నారాయణపురం, బసిరెడ్డిపల్లి, కొడువటూరు గ్రామాలలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను మండల ఏపీఎం రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులంతా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అనుగుణంగా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు రూ.2389, బి గ్రేడ్ వరికి రూ.2369 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయం చేయాలన్నారు. బచ్చన్నపేట మండలంలోని అన్ని ఐకెపి సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సమయానికి చెల్లింపులు జరుపుతామని, సన్న వరి ధాన్యానికి బోనస్ కూడా వర్తిస్తుందని రవి తెలిపారు. కార్యక్రమంలో సీసీ జిల్లా అధికారి ఎన్. సదానంద్, సీసీ నరసింహులు, యాదగిరి, మండల సమైక్య అధ్యక్షులు స్వప్న, వివోఏ గంగవ్వ, కమల, ఇందిరా గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు గద్ద సుధారాణి, సీఏ మాధవి, కార్యదర్శి గొర్రె జయ, వివోఏ కమిటీ సభ్యులు నవనీత, సంధ్య, ఎల్లమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు కల్పన, సంధ్య, రజిత, పద్మ, చంద్రవ్వ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మునిగే సురేష్



**జనగామ, మన చౌరాస్తా :** ఈనెల 15 నుంచి 19 వరకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 23 సంవత్సరాల జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామలోని స్కాలర్స్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మునిగే సురేష్ ఎంపికయ్యారు. గతంలో కూడా సురేష్ ఎన్నో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సాంకేతికులుగా పనిచేశారు. ఆయన ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్ తుమ్మ నీరజ జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ తోట మంజుల, జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్, కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్, కోశాధికారి ఆవుల అశోక్, తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గోరే సింగ్, కోశాధికారి కొండా రవి, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.









# అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మండలంలోని కొమురవెల్లి, అయినాపూర్, కిష్టంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అధికారులతో సమీక్షించి ఆనాడే దాదాపు 7500 వడ్ల కొనుగోలు కేంద్రాలను కేసీఆర్ ప్రారంభం చేశారని గుర్తు చేశారు. ఈ రోజు కూడా అవే కేంద్రా కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సన్న వడ్లకు ప్రకటించిన బోనస్ కూడా బకాయిలు ఉన్నట్లు తెలిసిందని అవి కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు.

# పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుల ఎన్నిక

- **ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్**
- **హన్మకొండలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం**



**హనుమకొండ, మన చౌరాస్తా :** పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం, కార్యకర్తల అభిమానం కలిగిన వారికే సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీలో ఉంటుందని వరంగల్, హన్మకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ అన్నారు. సోమవారం నాడు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ మాట్లాడుతూ... ఈ అభియాన్ ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేయడం కోసం, జిల్లా అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా పునఃసంఘటనా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేసే క్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ పదవిదారులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు, సీనియర్ నాయకుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ అభియాన్ ద్వారా అధికారం కేవలం కొంత మందికి మాత్రమే పరిమితం కాకుండా, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు నాయకత్వావకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చునని తెలిపారు. వినయంతో, దూరదృష్టితో, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను మీరు సూచించండి.. పార్టీ పునర్నిర్మాణంలో మీ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుంది.. అని అన్నారు. నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రతి నియోజకవర్గ ముఖ్య నేతలతో సంప్రదింపులు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... ఈ నెల 17వ తేదీన ఉదయం 10:00 గం.లకు హన్మకొండ డిసిసి భవన్ నందు ఏఐసిసి అబ్జర్వర్ నవ జ్యోతి పట్నాయక్ అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులతో ముఖ్య నేతలతో నూతనంగా డిసిసి అధ్యక్షుల నియామకం సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హన్మకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

**బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి**



**ఆదిలాబాద్, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బోథ్ ప్రజలను మభ్యపెట్టి, లేనిది ఉన్నట్టుగా కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే పనిలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేతలు ఉన్నారని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బోథ్ ఏమాత్రం అభివృద్ధి జరగలేదని దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విరిసిరారు. సోమవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ ఎమ్మెల్యే బోథ్ అభివృద్ధిపై హామీలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని, ఆనాడు అధికారం చేతిలో ఉన్న రెవెన్యూ డివిజన్ ఇవ్వకుండా, డిగ్రీ కాలేజ్ ను తరలించి, గ్రంథాల ఏర్పాటును మరిచి, మండల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన నిధులను మంజూరు కాకుండా అడ్డుకున్నది ఎవరో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. బోథ్ ఎక్స్ రోడ్ నుంచి బోథ్ పట్టణం వరకు రోడ్డు అభివృద్ధి, కుచులాపూర్ వెంకటేశ్వర ఆలయం నుంచి బోథ్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, బోథ్ సుందరీకరణ కోసం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, దాని ఆధారంగా ఇప్పుడు నిధులు వచ్చాయని తెలిపారు. కానీ బోథ్ శాసనసభ్యులు తానే తెచ్చాను అన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రర్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, రాజశేఖర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు షేక్ షాకీర్, అబ్దుల్ హసీబ్,కౌసర్, కురుమే గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ గొడవల్లో తలదూర్చొద్దు

- **పీఎస్‌లో పంచాయితీలు చేస్తే కఠిన చర్యలు**
- **పేదలను ఆదుకోవడంలో ముందుండాలి**
- **పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి**



**హైదరాబాద్, మన చౌరాస్తా :** పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్ లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.